RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU

TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER

PUBLISHED FROM
VISAKHAPATNAM

₹ : 5

Call : 9346960601
9866113513.

సంపుటి : 11 సంచిక : 14 2017 మార్చి1-15 పేజీలు : 8

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ. సంవత్సరం

CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
www.christavanaadu.weebly.com / www.christavanaadu.com / www.facebook.com / christavanaadu
christavanaadu@gmail.com / mail@christavanaadu.com / info@christavanaadu.com / christavanaadu1@yahoo.co.in

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి. లో



వాక్యాన్వేషణ

కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి. లో
ప్రతిరోజు మధ్యాహ్నం1:30 ని॥ లకు

వివరములకు :
ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ : ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
ఫోన్ : 9 666 444 222




దైవ సృష్టిలో మనుషులే ప్రత్యేకులు. అందుక్కారణం వారు దేవుని పిల్లలు. కోట్లాది జీవరాశుల సమ్మేళనమే సృష్టి. దేని ప్రత్యేకత దానిదే. ఒకదానికొకటి పొంతన లేనట్లే కన్పిస్తుంటాయి గాని అన్నీ కలిసి జీవిస్తాయి. ఒకదాన్నొకటి కరచుకొని భక్షిస్తుంటాయి. కాని సృష్టిలో వాటి ఉనికికి ఏ ఢోకాలేదు. వాటికేదైనా అపకారం సంభవించి సృష్టిలో ఏకంగా అవి లేకుండానే పోవలసి 2లో



అనుభవం కాదు కావలసింది...
'జ్ఞానం' కావాలి !
-స్వామి సుందర చైతన్య



దేవుడు మనల్ని హెచ్చిస్తుంటారు.
హెచ్చించుట ఆయన పని.
తగ్గించుకొనుట మన పని.
- ఎన్. జయపాల్, చెన్నై.



మన బలహీనతే మన బలం. అలాగే మన బలమే మన బలహీనత. ఎందుకంటే బలంలో ఎక్స్‌పెక్టేషన్ ఎక్కువైపోతుంటాయి.
- సునీల్
'మీలో ఎవరు కోటీశ్వరుడు' షోలో.

బిషప్ యెహోషువా (హైద్రాబాద్) ముఖ్య ప్రసంగాలతో...

## యేసయ్య స్వస్థత ఆశీర్వాద పండుగలు

5లో



## క్రైస్తవ్యాన్ని భ్రష్టుపట్టిస్తున్న నాయకులు.. సేవకులు?!

పరిశుద్ధ గ్రంథంలో దేవుని ఆలోచనలు ఒకలా ఉంటే తద్విరుద్ధంగా లోకాలోచనలతో నిండుకొని దేవుని సంకల్పానికి తద్వారా 'క్రైస్తవ్యానికి భ్రష్టుపట్టిస్తున్న నాయకులు.. సేవకులు' తెలుగు రాష్ట్రాల్లో ప్రతి జిల్లాలోను ఉన్నారన్నది విశ్వసనీయ సమాచారం. అందు పాతతరం వారేగాక క్రొత్తతరం వారూ ఉన్నారని తెలుస్తోంది. అలాంటివారు చేస్తున్నవి ఎంతవరకు వాక్యానుసారం? అని ప్రశ్నిస్తున్న వారెందరో! అందుకు జవాబుగా ఆ యా నాయకులు.. సేవకుల పరిచర్యలను వారి ఫొటోలతోబాటు వారి సంస్థల పేర్లను తెలుపుతూ వాక్యానుసారంగా 'క్రైస్తవనాడు' వివరించనుంది. ముందుగా విశాఖపట్నం, హైద్రాబాద్, విజయవాడ ప్రాంతాల వారిని గురించి పాఠకులు అతి త్వరలో చదువగలరు. సేవను గురించి దేవుని ఉద్దేశ్యం అలా ఉంటే వీరు ఇలా చేస్తున్నారా అని ఆ వివరణలు చదివినవారు ఆశ్చర్యపోక తప్పదు. నిజాయితీగా దేవుని కోసం ఆత్మలను సంపాదించే సేవకులెవరో, ఆస్తులు సంపాదించడం కోసం సేవ ముసుగేసుకున్నదెవరో మీకు సుళువుగానే తెలిసిపోతుంది! చదవండి.. సత్యాసత్యాలు ఎరగండి!! మీ స్పందనా తెలపండి!!! - బ్రదర్ వైకెయార్.

'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజుపై

## రంజిత్ ఓఫీర్ ఫైర్!





❑ శుక్రవారం టివి ప్రోగ్రాంలో మాటతీరు ఒకలా! అందుకు భిన్నంగా ఆదివారం ఆరాధన(?)లో మరోలా మాట్లాడిన ఓఫీర్!!

❑ సద్విమర్శ తట్టుకోలేక ఆదివారం ఆరాధనలో తిట్లదండకం!

❑ దైవారాధనలో తిట్లా?! భలే బోధకులు, భలే విశ్వాసులు.. కాదు కాదు ఫాలోవర్స్?!

❑ ఇట్టికోవలో ఉన్నవారు ఎవరైనా తక్షణం మారుమనస్సు పొందాలి.. మన ప్రభువైన యేసుక్రీస్తుకు మాత్రమే ఫాలోవర్స్‌గా ఉండాలి. ఎందుకంటే "మనం క్రీస్తువారము. క్రీస్తు దేవునివారు" అని పరిశుద్ధ గ్రంథం ఖచ్చితంగా చెబుతుంది. మనం క్రీస్తువారమంటే - క్రైస్తవులము. తద్వారానే దేవుని కుటుంబీకులము. అట్టి దేవున్ని మనం కలిగున్నాం. అందుకు దేవునికి స్తోత్రము.

❑ ప్రతి కువిమర్శకు జవాబిస్తాం. 'అజ్ఞానంగా మాట్లాడినవారి నోళ్ల మూయించమన్న' దేవుని వాక్యాన్ని మా కడవరకు నెరవేరుస్తూనే ఉంటాం. .

❑ ఇన్నాళ్లు దేవుని జ్ఞానమని చెప్పి అజ్ఞానంతో కూడిన దుర్బోధలు చేస్తూ.. ధన సంపాధనే ధ్యేయంగా చేసుకొని తమ పబ్బం గడుపుకుంటున్న ఎవర్నీ 'క్రైస్తవనాడు' విడువదు. అందెట్టి పక్షపాతం లేదు. తద్వారా ఎవరేంటి.. వారి బోధలేపాటివి.. వారి సాక్ష్యాలెంతటివో తేటతెల్లం కాగలవు. సత్యనిరూపణకోసం 'క్రైస్తవనాడు' ఎల్లప్పుడూ సిద్ధమే.

దుర్బోధకుల.. దుర్బోధలు.. సాక్ష్యాలు ఎలాంటివోనన్నది విశ్వాసులందరూ పరీక్షించాలని కోరుతున్నాం. లేకుంటే వారు తమ మాటల గారడీలతో మిమ్మల్ని బోల్తా కొట్టిస్తూ మీ కష్టార్జితాన్ని వారికి చరస్థిరాస్తులుగా మలచుకోగలరు. జాగ్రత్త సుమా! ఇప్పటికే అలా ఎందరో తమకోసం ఆస్తులను పోగేసుకున్న జాబితాలో ఉన్నారు. ఇకపైనైనా విశ్వాసులు జాగ్రత్తపడాలని మరనేకుల కోరికను మీకిలా తెలుపుతున్నాం. ఇటువంటి అనేక విషయాలపై వారి వారి ఫోటోలతో సహా ప్రచురించనున్నాం. వీలునుబట్టి వారి ఆస్తుల వివరాలూ తెలిపేందుకు ప్రయత్నిస్తాం. దేవుని వాక్యంలో ఉన్నదాన్ని ఉన్నట్లు తెలిపే వివరణలు ఏప్రిల్ నుంచి 'క్రైస్తవనాడు' పాఠకులు చదవగలరు - ఎడిటర్.

## రెవ.డా.పి.సుందర్‌సింగ్ కు బిషప్ బిరుదు ప్రధానం!



ఆంధ్రబాప్టిస్ట్ చర్చ్ (రుద్రవారి వీధి, విశాఖపట్నం) ఛైర్మన్ రెవ.డా.వి.సుందర్ సింగ్ సేవలను గుర్తించి **ACTC** (హైద్రాబాద్) వారు ఆయన్ని బిషప్ బిరుదుతో సత్కరించారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని సంఘపెద్దలు బిషప్ సుందర్‌సింగ్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘకాపరి రెవ.డేవిడ్ విక్టర్, మాజీ కాపరి రెవ.జాన్ **ACTC** తరపున, సంఘపెద్దలు విశ్వాసులతోబాటు పాల్గొన్నారు. బిషప్ సుందర్‌సింగ్ సేవలను కొనియాడారు.

## రెవ.టి.ఎ.ప్రభుకిరణ్.. 'ఆకాశ ధాన్యం' పుస్తకంపై అభినందన!





రెవ.ఎం.ఎ.నాయుడు

ప్రముఖ సేవకులు, సీనియర్ జర్నలిస్ట్ రెవ.టి.ఎ.ప్రభుకిరణ్ గారు సాక్షి దినపత్రికలో ప్రతీ ఆదివారం వ్రాసిన సువార్తలను 'ఆకాశధాన్యం' పుస్తకరూపాన క్రైస్తవ లోకానికి అందించిన సంగతి 'క్రైస్తవనాడు' పాఠకులకు తెలిసిందే. ఆ పుస్తకాన్ని చదివిన అనేకమంది తమ అభినందనలు తెలియజేస్తున్నారు. వాటిలో ఓ అభినందనే ఇప్పుడు మీరు చదువబోయేది. దీన్ని వ్రాసినవారు విజయనగరం జిల్లాలో ప్రముఖ బాప్టిస్ట్ సంఘమైన 'సిమ్స్ ప్లాటినమ్ బాప్టిస్ట్ చర్చ్' కోశాధికారి రెవ.ఎం.ఎ.నాయుడు గారు. 3లో

## విశ్వాసులకు సినిమా చూపిస్తున్న బోధకులు.. భ్రష్టులు?!

బ్రదర్ వైకెయార్ వాక్యానుసార వివరణలు అలాంటోళ్ల ఫోటోలతో సహా 'క్రైస్తవనాడు' ఏప్రిల్లో

బైబిల్ క్విజ్

అందరికీ అవకాశం! స్త్రీ, పురుష భేదం లేదు!

పరీక్ష తేదీ 25-04-2017

16-04-2017 నుండి పరీక్ష తేదీ వరకు.. ప్రతిరోజు సా॥6గం॥ నుండి 9గం॥ వరకు బైబిలు నుండి ముఖ్యమైన పాఠాలు అనుభవజ్ఞులైన దైవజనులచే బోధించబడును. బోధించబడిన వాటినుండే ప్రశ్నలు ఉంటాయి.

మొదటి బహుమతి: ఇన్వెర్టర్
రెండవ బహుమతి: రిఫ్రిజిరేటర్
మూడవ బహుమతి: వాషింగ్ మెషిన్
నాల్గవ బహుమతి: కుట్టు మిషన్
3 కన్సోలేషన్ బహుమతులు: మిక్సీలు


స్థలం
క్రీస్తు సంఘము
దయాల్ నగర్
బి.సి.రోడ్
పెట్రోల్ బంక్ ప్రక్కన
గాజువాక, విశాఖపట్నం.

రిజిస్ట్రేషన్ ఫీజు రూ॥ 100/-లు మాత్రమే !

ఫోన్స్ : 9948093521 / 9030985024
9247761473 / 9885766126

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





## ఇవేం గొడవలు!

క్రైస్తవ్యాన్ని ప్రక్కదారిపట్టిస్తున్న బోధకులు(?) ఈమధ్య కాలంలో సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నారు. యేసు బోధల్ని.. తద్వారా పరిశుద్ధగ్రంథంలో ఆవిష్కారమయ్యే దేవుని మనసుని ఇతరులకు చెప్పాల్సిన విధంగా వారు చెప్పలేకున్నారు. పరిశుద్ధగ్రంథంలోనున్న మాటల్ని ఇతరులు ప్రశ్నించినా.. విమర్శించినా సాత్వికంతో సమాధానం చెప్పాల్సిందేగాని వారిని తిరిగి విమర్శించుట, ఇష్టానుసారంగా వారి గురించి మాట్లాడుట క్రైస్తవులకు తగదన్నది ఎరుగని బోధకులెక్కువై లేనిపోని గొడవలకు కారణమగుట కడుశోచనీయం. ఆ విధంగా గొడవలకు కారణమయ్యే పరుష పదజాలాన్ని వాడేవారు బోధకులనబడరు. ఎవరేవిధంగా ప్రశ్నించినా, సందేహాలను రేకెత్తించినా జవాబెలా ఇవ్వాలోనన్నదానికి యేసు.. ఆయన శిష్యుల జీవితాలే మాదిరి. వాటిని మాదిరిగా చేసుకోక, లేనిపోని ఆధిపత్యాలకై వెంపర్లాడే స్వభావాలతో దర్పం వెలిబుచ్చే దౌర్భాగ్యస్థితి కనబరచేవారు ఏనాటికీ యేసుక్రీస్తుకు శిష్యులు కాలేరు. ఒకరిపై ఒకరు నిందలేసుకొంటూ.. ఎగతాళి చేసుకొంటూ.. దేవుని గురించే మేం చెబుతున్నామంటున్న వారెవరైనా.. వారి ధోరణి ఆక్షేపణీయం. అది ఆధ్యాత్మికత అన్పించుకోదన్నది ఆధ్యాత్మికతలో అనుభవంగడించిన వారి హితవు. సోషల్‌మీడియా వేదికగా క్రైస్తవ, హైందవ, ముస్లింల మధ్య జరుగుతున్నవి ఇప్పటికే చాలాచోట్ల గొడవలకు దారితీస్తున్నాయని వింటున్నాం. వీరిలో ఇస్లాం బోధకుల ధోరణి ఒకింత మర్యాదపూర్వకంగా ఉంటోందన్నది చూడగలం. బోధలవల్ల మతాల మధ్య ఏర్పడిన లేక ఏర్పడే అవకాశమున్న గొడవలు మరింత తీవ్రం కాకముందే మేల్కొనాల్సిన అవసరం అందరిపై ఉందన్నది గమనార్హం. దేవుని గురించి చెప్పేవారు గ్రంథాలను బట్టి బోధించొచ్చు.. ప్రశ్నించి తెలుసుకోవచ్చు. అంతేగాని, దైవం పేరున గొడవలురేగేట్లు ప్రవర్తన కనబర్చేవారు దేవుని గురించి చెప్పుట విడ్డూరం అంటున్నారు ఆధ్యాత్మికులు. "ఎవరైనా బోధించేటప్పుడు దైవోక్తులను బోధించునట్లుండవలెను" అన్న పరిశుద్ధగ్రంథంలోగల వాక్యం క్రైస్తవ బోధకులమంటున్నవారైనా ఆచరణలో చూపాల్సిందే. అలాగే, "హేతువడుగు ప్రతివానికి సాత్వికముతో సమాధానమివ్వాలి" అన్న వాక్యాన్నీ ఆ యా బోధకులు ఇతరులకు కనబర్చాలంటున్న వారి హితవు వినుట శ్రేయస్కరం! ఏమంటారు? **– బ్రదర్ వై.కనకరాజు**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



## వీరా క్రైస్తవులు?!

**● ధనం కోసం యేసుక్రీస్తును ప్రక్కన పెడుతున్నవైనం! ● లాభార్జన కోసం సత్యం తెలిసినా అదీ విడుచుటకు పూనుకుంటున్న పాస్టర్లు, బోధకులు! ● మొదటి శతాబ్దంలో క్రైస్తవులను చూచి... 'భూమిని తలక్రిందులు చేయువారు' అన్న సాక్ష్యం నేడున్న వారిలో ఎంతమందికి ఉంది?**

**అనేకులు, విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరుబోతులును మోసపుచ్చువారునై యున్నారు. వారి నోళ్లు మూయింపవలెను. అట్టి వారు 'ఉపదేశింపకూడని వాటిని దుర్లాభముకొరకు ఉపదేశించుచు,' కుటుంబములకు కుటుంబములనే పాడుచేయుచున్నారు. ★**

***పై దేవుని మాటకి సాక్ష్యులను గూర్చే ఇప్పుడు మీరు చదువబోయేది!***

ధనం... ధనం... మనిషి చేసిన కరెన్సీ నోటుకు ఆ మనిషే దాసోహమైపోవడం కడుశోచనీయం. క్రైస్తవేతరులు అలా ఉన్నా మనం ప్రశ్నించలేం గాని క్రైస్తవులు కూడా ధనానికి దాసోహమైపోవడం వారి భ్రష్టత్వానికి చిహ్నం. సత్యము అనగా వాక్యము తెలుసుకున్నా.. ధనం కోసం దానిని వదిలి వేయుట నేడు అనేకమంది క్రైస్తవులలో జరుగుతుంది. అందులో అత్యధికులు పాస్టర్లు, బోధకులే. ధనాన్ని ఇచ్చేవారు దేవునికి అనగా వాక్యానికి వ్యతిరేకులైనా వీరికి అనవసరం. వారిస్తున్న ధనమే వీరికి చాలు. వారి దుర్బోధలను వీరు ప్రచారం చేసేస్తుంటారు. వారిని అమాంతం ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కించేంతలా పొగడ్తలతో ముంచేస్తారు. ఆ ధనవంతుడు పొగడ్తలలో మునిగి ఇక అక్కడ్నుంచి దిగడు. ఆ ధనవంతుడు తన సంపాదన యావత్తు పొగొట్టుకున్నంతవరకు వారిని కనికరించరు. అప్పటి వరకు వీరి మనస్సు కుదుటపడదు. చివరకు అతగాడు అన్నీ పోగొట్టుకొని లేమిలోకి వెళ్లిన తరువాత నిర్దాక్షిణ్యంగా వదిలి వెళ్లిపోతారు. మోసగించుటలో ఇదో రకం. ఇంకొందరైతే విదేశాలలో యథార్థమైన సేవాతత్పరులుగా చలామణి అగుతూ అక్కడున్న వారిని స్పాన్సర్ చేయమని అడుగుతారు. వారు సేవకే కదాయని ఇస్తారు. ఇచ్చినదానిని ఇక్కడకు తెచ్చి వీరి దర్పం చూపిస్తారు. యథార్థంగా సేవ చేయమని వారిస్తే, అందులో 90శాతం వీరి సొంత ఖర్చులే! మిగిలిన దానితో సేవ చేస్తున్నామనిపిస్తారు. ఇదేం న్యాయం? ఇలా ధనాపేక్షకై వెంపర్లాడేవారు ఒక్కొక్కరూ ఒక్కోరకం. వీరందరూ క్రైస్తవేతరుల్లా ధనం కోసమే జీవిస్తున్నారే గాని దేవునికోసం కాదన్నది వారి జీవన విధానాన్ని చూస్తే ఇట్టే అర్థమైపోతుంది. ఇక క్రీస్తును నమ్మిన వీరికి, క్రీస్తును నమ్మని ఇతరులకు తేడా ఏంటి? మొదటి శతాబ్దంలో యేసుక్రీస్తు శిష్యులు కూడా వారి జీవితాల్లో ఒక్కొక్కరూ ఒక్కో విధంగా దేవుని కోసం జీవించారు. వారు చేసిన సేవ ఎటువంటి స్వార్థాలు లేకుండా దేవునికి మహిమార్థంగా జరిగినట్లు బైబిలే సాక్ష్యమిస్తుంది. వారూ క్రీస్తులా బ్రతికారు. తోటి సహోదరులను దేవునిలో అభివృద్ధి చెందేలా సహకరిస్తూ ప్రోత్సహించారు. వీరి విషయమై 'భూమిని తలక్రిందులు చేయువారు' ఇక్కడికీ వచ్చియున్నారని ఆనాడున్న ప్రజలే వారిని గూర్చి ఇచ్చిన సాక్ష్యమూ బైబిల్లో చదువగలం. క్రీస్తులో వారి ప్రవర్తన ఆనాడు జీవించే జనులను ఆలోచింపజేసింది.. దేవునికి భయపడినట్లు చేసిందన్నదీ బైబిల్ సాక్ష్యమే. వారు దేవుని కొరకు, యేసుక్రీస్తు కొరకు అలాంటి సాక్ష్యం కలిగి జీవించారు. చివరకు సేవలో వారి ప్రాణాలను సహితం లెక్కచేయలేదని చదువగలం. తుదకు వారి జీవితాలు దేవుని చిత్తానుసారంగా ముగిసాయి. నేడున్న మనకు వారి జీవితాలే మార్గదర్శకాలు. అలా కాకుండా నేటి క్రైస్తవుల్లో కొందరు ధనంకోసం తలక్రిందులైపోతూ వారి జీవితాలకు సాక్ష్యాల్లేకుండా చేసుకుంటున్నారని విజ్ఞులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. ఇటువంటివారు ఎంతో కాలం నిలబడరనీ చెబుతున్నారు. దేవుడు ఇటువంటివారికి తగిన ప్రతిఫలం ఇచ్చుటలో వెనుదీయరని నేడెందరో అట్టివారి జీవితాలు సాక్ష్యాలుగా మనకు కనబడుతున్నాయి. దైవోగ్రత వల్ల వారు నాశనపాత్రులైపోతున్నారు. ఒక్కప్పుడు వారిని గౌరవించే ప్రజల్లో తర్వాతి కాలంలో చులకనైపోవుటా చూస్తున్నాం. అట్టి కోవలో ఎవరూ ఉండరాదన్నదే మా ఆకాంక్ష. అందుకు 'దేవునికి స్తోత్రము'. క్రైస్తవులకు దేవుని దగ్గరనుండి ఆశీర్వాదాలే రావాలిగాని శాపాలు కాదు. ఇది గ్రహించి క్రైస్తవులందరూ మున్ముందుకు సాగాలి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# క్రైస్తవులు దేవుని పిల్లలా?!



శ్రీమతి రేచల్ ఆలీస్ ఫిల్‌బర్ట్
సంగారెడ్డి, తెలంగాణ.

మానవులందరు దేవుని సృష్టి. ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడియున్నారని కొలస్సి 1:16 లో చదువుచున్నాము. **ఆకాశమందును, భూమియందును, దృశ్యమైనవైనను, అదృశ్యమైన వైనను ఆయన సృష్టియే.** సృష్టింపబడిన ఈ లోకమును దేవుడు ఎంతో ప్రేమించి, మానవుల కొరకు ఒక రక్షణ ప్రణాళికను తన అద్వితీయ కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా సిద్ధపరచినట్లు యోహాను 3:16లో మనం చదవగలం. **"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారమిచ్చెను"** అని యోహాను 1:12; నందు, **"చెదరిపోయిన దేవుని పిల్లలను ఏకముగా సమకూర్చుటకును ఆయన చావనైయున్నాడు"** అని యోహాను 11:52 నందు స్పష్టీకరించబడింది.

అందరూ దేవుని చేత సృష్టింపబడినప్పటికిని, పిల్లలగుటకు అధికారము యేసును రక్షకునిగా అంగీకరించువారికి మాత్రమే కలదు. దేవుని పిల్లలమగునట్లు తండ్రి క్రీస్తు ద్వారా మనలను ప్రేమించి, లోకమును, పాపమును లేని వారిగా మనం ఉండాలని 1యోహాను 3:1-10 వచనాలు తెలుపుతున్నాయి. పాపము చేయు ప్రతివారు ప్రభువును ఎరుగక అపవాది పిల్లలుగా ఉన్నట్లు చదువుచున్నాము. అలాగే రోమా 9:8 నందు శరీర సంబంధమైన పిల్లలు దేవుని పిల్లలు కారు. కాని, వాగ్ధాన సంబంధమైన పిల్లలు అబ్రహాము సంతానమని ఎంచబడుదురని వ్రాయబడియున్నది.

యేసుక్రీస్తును అంగీకరించుట ద్వారా కుమారులుగా, దత్తపుత్రులుగా, వారసులుగా దేవుని కుటుంబములో చేరుతున్నాము. ఇది దేవుని యొక్క అనాది సంకల్పమని ఎఫెస్సి 1:5, గలతి 4:5,6 నందు, మరియు ఆత్మ తానే మనము దేవుని పిల్లలమని రోమా 8:14-17 సాక్ష్యమిచ్చుచున్నట్లు చదువుచున్నాము. అంతమాత్రమే కాక, అబ్బా! తండ్రీ! అని మొర్రపెట్టుటకు అధికారము, దేవుని వారసులుగా దేవుని మహిమను పొందునట్లు ఆయన శ్రమలోకూడా మనం పాలిభాగస్తులము. యేసుక్రీస్తు రక్షణ లేకుండా మనం దేవుని పిల్లలముకాలేము. క్రైస్తవులు అని నేడు పిలువబడుచున్న చాలా మందిలో యేసుతో వ్యక్తిగత సంబంధంగాని, రక్షణ అనుభవం గాని, విశ్వాస జీవితం గాని కనబడుటలేదు. అందువలన క్రైస్తవులందరూ దేవుని పిల్లలు కారని గమనించాలి. క్రీస్తును ధరించి, అనుసరించి నడుచు క్రైస్తవులు మాత్రమే దేవుని పిల్లలు అని తెలుసుకోవాలి.



**మనకు ఏదైనా ఆలస్యం అవుతుందంటే.. అది దేవునికి పని. ఆయనే తగిన సమయమందు దాన్నిస్తారు.**
**- రెవ.డి.ఎస్.ఎన్.రాజు, గాజువాక, విశాఖపట్నం.**




# విజయాన్ని చేకూర్చేది దైవభయమే : రెవ.టి.ఎ.ప్రభుకిరణ్

'ఆకాశధాన్యం' పుస్తకం నుంచి



**రెవ.టి.ఎ.ప్రభుకిరణ్ సీనియర్ జర్నలిస్ట్.. నిగర్వి.. సత్యపక్షాన పోరాటంలో అనేకుల విమర్శలెదుర్కొన్నా దేవుని భయంతో వాటన్నిటికి ఎదురొడ్డి పోరాడిన ధీశాలి. మరిముఖ్యంగా సత్యపక్షాన పోరాటంలోనున్న వారికి ఎదురయ్యే కష్టనష్టాలనెరిగి, నేనున్నా అని వారికి భరోసానిస్తూ.. ప్రోత్సహించే స్వభావం పుష్కలంగా కలిగిన క్రీస్తునందు సహోదరులు రెవ.టి.ఎ.ప్రభుకిరణ్ గార్కి 'క్రైస్తవనాడు' మరోసారి కృతజ్ఞతలు తెలుపుతోంది. ప్రతి ఆదివారం సాక్షి దినపత్రికలో ముద్రించబడిన రచనలు 'ఆకాశధాన్యం' పుస్తకరూపాన పాఠకులకు అందుబాటులోకి తెచ్చారు. వాటిని 'క్రైస్తవనాడు' పాఠకులకు ఈ సంచిక నుంచి అందిస్తున్నాం. చదవండి.. వాక్యంలో బలపడండి.. సందేహాలు, ప్రశ్నలుంటే సంధించండి. వారి పరిచర్యకోసం.. అటువంటి వారి రచనలు మీకిలా అందిస్తున్న 'క్రైస్తవనాడు' కోసం మీ కుటుంబ ప్రార్ధనల్లో గుర్తుచేసుకోవాలని పాఠకులకు మనవిచేస్తున్నాం. అలాగే మీకోసం మా ప్రతిదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొంటున్నామని సవినయంగా తెలుపుతున్నాం - 'క్రైస్తవనాడు' కుటుంబాలు తెలుగు రాష్ట్రాలు.**

ఎంతో నిపుణులైన వాళ్ళంతా కలిసి నిర్మించిన 'టైటానిక్' ఓడ మొదటి ప్రయాణంలోనే నడిసముద్రంలో మునిగిపోయి 1500 మందిని జలసమాధి చేసింది. ఎన్నడూ ఓడను చూడనైనా చూడని నోవహు నిర్మించుకున్న ఓడ మహాజల ప్రళయంలో కూడా అతన్ని, అతని కుటుంబాన్ని క్షేమంగా దరికి చేర్చింది. మన జ్ఞానసంపద కాదు, దానికి తోడయ్యే దైవానుగ్రహమే మనకు విజయం చేకూర్చుతుంది. ఓడల గురించి ఏమీ ఎరుగని నోవహు తన ఓడనంతనీ దేవుడు ఆజ్ఞాపించినట్లు నిర్మించుకున్నాడు (ఆది 7:5). అందుకే అది అతణ్ణి కాపాడింది.

ఎలీషా ప్రవక్త వద్ద సేవకుడుగా ఉన్న గెహాజీది కూడా 'టైటానిక్' లాగే విషాదాంతమైన జీవితం. నిజానికి ఏలియా, ఎలీషా వంటి మహా ప్రవక్తల జాబితాలో చేరవలసిన అద్భుతమైన జీవితం అతనిది. ఎలీషా వంటి మహాప్రవక్తకు అనుచరుడుగా, దేవునికి అతి సమీపంగా, దేవుని అద్భుత కార్యాలెన్నింటికో ప్రత్యక్షసాక్షిగా ఎంతో ఉజ్వలంగా సాగిన గెహాజీ జీవితాన్ని 'ప్రలోభం' అనే శకలం ఢీకొట్టింది. దేవుడిచ్చిన వాటితో తృప్తిపడకుండా, తనకు చెందని, తాను ముట్టకూడని 'కానుకలను' దొంగచాటుగా స్వీకరించడమే గెహాజీ చేసిన పాపం. దేవుని సన్నిధిలోనే నిరంతరం జీవితాన్ని గడిపే గెహాజీ 'దేవుడు నన్ను చూడడులే' అనుకోవడం నిజంగా ఆశ్చర్యం. ఆ నకిలీ ధీమాయే అతన్ని నట్టేట ముంచింది. పరలోక సంబంధమైన, దైవికమైన విలువల కోసం దేవుని చేత అభిషేకించబడిన జీవితాన్ని, తుచ్ఛమైన లోకసంబంధమైన కానుకల కోసం పణంగా పెట్టి అతను భ్రష్టత్వాన్ని, చరిత్రహీనతను చివరికి ఎంతో హేయమైన కుష్టురోగాన్ని కొనితెచ్చుకున్నాడు.

గెహాజీలుగా మారటం బహు తేలిక. కాని ఎలీషాల్లాగా నియమనిష్టలతో బతకడం చాలా కష్టం. అబద్ధాలు, మోసాలు, కుతంత్రాలతో నిర్మించుకున్న కోటలు పేకమేడల్లా ఏదో ఒకరోజున కూలిపోవడం ఖాయం. శాశ్వతమైన విలువలు పునాదిగా, దేవునికి మహిమ తీసుకురావడమే ధ్యేయంగా నిర్మితమయ్యే జీవితాలు లోకమంతటికీ రక్షణపరిమళాలను వెదజల్లుతాయి. మన పరిచర్య లోకానికి కాదు, ముందుగా దేవునికి అమోదయోగ్యంగా ఉండాలి. ఎంతో అట్టహాసంతో ప్రారంభమై, ఆర్భాటంతో కొనసాగిన పరిచర్య అర్ధాంతరంగా విషాదాంతమైతే అంతకన్నా శాపగ్రస్తమైన విషయం మరొకటి ఉంటుందా?

ఎట్టి పరిస్థితుల్లోనూ మునగని ఓడగా 'టైటానిక్' నిర్మితమైంది. కాని, అనూహ్యంగా ఒక మంచు శకలాన్ని ఢీకొట్టి నడిసముద్రంలో మునిగింది. నన్నెవరూ ఏమీ చేయలేరు, చివరికి దేవుడు కూడా నన్ను తాకలేడు అన్న ధీమాతోనే చాలా జీవితాలు, పరిచర్యలు భ్రష్టుపట్టిపోయాయి. జీవితంలో విజయాన్ని చేకూర్చేది దైవభయమేనన్న విషయాన్ని మర్చిపోయిన రోజు నుంచే విషాదాంతానికి 'కౌంట్‌డౌన్' ప్రారంభం అవుతుంది.



# కులవ్యవస్థ

దేవుని దృష్టిలో విశ్వాసులంతా ఒకే సంఘం, ఒకే కుటుంబం. దేవుడు మనిషిని తన రూపంలో చేసి మనిషికి అపారమైన విలువ, గౌరవం ఇచ్చాడు. కులవ్యవస్థ ఒకరిని హెచ్చుగా, ఒకరిని తక్కువగా చేసి దేవునికే అవమానం తెచ్చే వ్యవస్థ. కాబట్టి పేరు వెనుక, ముందు కులమునకు సంబంధించిన తోకలు అనగా కులం పేరు తీసివేసి మనమంతా ఒకటే, దేవుని బిడ్డలం అని లోకానికి చాటించి దేవుని మన్ననలు పొందుకుందాం.

**రెవ.పి.వి.ప్రసాద్, విశాఖపట్నం**

# తండ్రియైన దేవుని నామములు - వాటి అర్థములు

**"అందుకు దేవుడు - నేను ఉన్నవాడను అనువాడ ( I AM WHO I AM ) నై యున్నానని మోషేతో చెప్పెను......." (నిర్గమకాండము 3:25)**

1. యెహోవా ఎలోహి - సర్వసృష్టికర్త ( ఆదికాండము 12:6)
2. యెహోవా యీరే - యెహోవా చూచుకొనును (ఆదికాండము 22:14)
3. యెహోవా రోఫెకా - నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే (నిర్గమకాండము15:26)
4. యెహోవా నిస్సీ - యెహోవాయే మా ధ్వజము (నిర్గమకాండము 17:15,16)
5. యెహోవా మెకడెస్ - పరిశుద్ధపరచు యెహోవా (లేవీ కాండము 11:44; 20:8)
6. యెహోవా షాలోం - యెహోవా సమాధాన కర్త (న్యాయాధిపతులు 6:24)
7. యెహోవా రోహి - యెహోవా నా కాపరి (కీర్తనలు 23:1)
8. యెహోవా హోసేను - మన సృష్టికర్త (కీర్తనలు 95:6,7)
9. యెహోవా ఎలోహిమ్ - ప్రభువే మన దేవుడు (కీర్తనలు 99:5)
10. యెహోవా షమ్మా - ప్రభువు ఇక్కడ ఉన్నాడు (యెహేజ్కేలు 48:35)
11. యెహోవా ఎలోహే - నా ప్రభువా, నా దేవా (యోహాను 20:28)
12. యెహోవా సిద్కేను - ప్రభువే మన నీతి (1కొరింథీ. 1:31)



బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

# చిన్న వయసులోనే దురలవాట్లు..!

## ఆపై బాగుపడదామని సంఘాలకెళ్తే..?!



చిన్న వయస్సులోనే త్రాగుడుకు, వ్యభిచారానికి దొంగతనమునకు చెడు స్నేహాలునుబట్టి జీవితాన్ని పాడుచేసుకొంటున్నారు. చాలా కుటుంబాలలో శాంతి సమాధానంలేక బిడ్డలు తమ జీవితాలను పాడుచేసుకొంటున్నారు. కుటుంబ పరిస్థితి ఆ రీతిగా ఉంటే సంఘానికైన వెళ్ళి బాగుపడతారు అనుకుంటే సంఘ పరిస్థితి కూడా అదేరీతిగా ఉంది. సంఘాలలో కూడ నెమ్మది లేదు. దుర్బోధలు ఆకర్షణీయమైన బోధలు ప్రభువు వాక్యాన్ని చెప్పేదానికంటె కల్లబొల్లి కథలు చెప్పి వారి సంఘానికి ఆకర్షించుకొంటున్నారు. ప్రస్తుత కాలంలో సంఘ పరిస్థితులు చాలా బాధగా ఉన్నాయి. కొన్ని సంఘాలు క్షీణించిపోతుంటే, కొన్ని సంఘాలు దుర్బోధలకులోనై బెరి బెరి వ్యాధిలా ఉబ్బుతున్నాయి. అది వాపే గాని బలంకాదు. సంఘాలు వాక్యముచేత బలపరచబడాలి. సంఘ నాయకులు వాక్యప్రకారము సంఘాలను నడిపేటట్లుగా విశ్వాసులు ప్రార్థించాలి.

**(యేసు అనుచరులు పుస్తకంలో డా.పి.జోషి (హైద్రాబాద్) గారు రాసిన సంపాదకియంలో కొంత భాగాన్ని ప్రభువు (వాక్యం) లోమరింత బలపడేందుకు మీకిలా అందించాం -ఎడిటర్.)**

# ప్రేమే వైద్యం

**మా** తండ్రి గార్కి అన్ని సౌకర్యాలు సమకూర్చాను, పిలిస్తే పలికే సేవకుల్ని ఏర్పాటు చేసాను, మంచి వైద్యాన్ని ఆయనకు స్వస్తత కలిగించేలా ఏర్పాటు చేసాను. కాని, ఎవరూ ఆయనకు స్వస్తత కలిగించడంలేదు అని వాపోయాడు శ్రీమంతుడైన కొడుకు.

'అసలు వైద్యం, మీ ప్రేమ. మీరు రోజులో సమయం ఆయనకు కేటాయించండి. ఆప్యాయంగా మాట్లాడి, ప్రేమగా సేవలు చేయండి. ఆ తరువాత చూడండి' అని వైద్యుడు సలహా ఇచ్చాడు. కొడుకు అలా చేయగానే ముసలాయన బాగా కోలుకున్నాడు.



పి.ఇమ్మానుయేలు,
చీఫ్ మేనేజరు(రిటైర్డ్)
భారతీయ స్టేట్ బ్యాంక్, విశాఖ.

వర్తమాన ప్రపంచంలో డబ్బుకు అన్ని సుఖసౌఖ్యాలు అందుబాటులో ఉన్నాయి. కాని, ఎటు చూసినా ప్రేమ ఎడారే! ప్రేమ డబ్బుకు దొరికేది కాదు.

మొక్క, బ్రతికి మామూలుగా ఎదగాలంటే తడి తగలాలి. మనిషి జీవితం ఆనందమయంగా గడవాలంటే, మనసుకు ప్రేమ అనే తడితగలాలి. పశువులు శరీరంతో బతుకుతాయి. మనిషి మనస్సుతో జీవిస్తాడు. పశువులు శరీర అవసరాలతో సరిపెట్టుకొంటాయి. మనిషి మనసు ఒడిలో సేదతీరాలనుకుంటాడు. మనసూ, ప్రేమ పవనాలు తనను పులకింప చేయాలని కోరుకుంటుంది. స్నేహాలు, బాంధవ్యాలు, ప్రేమ సూత్రంతోనే ముడిపడి ఉంటాయి. ప్రేమలేకపోతే ఏ బంధమ బలంగా ఉండదు. రోగులకు మందులకంటే ఆప్యాయత, ప్రేమ, ఆదరణ ముఖ్యమైనవి. అదే వారిని త్వరగా కోలుకొనేలా చేస్తాయి. ప్రేమ దైవలక్షణం - పువ్వుకు తావివంటిదే మనసుకు ప్రేమ. సజీవమూర్తిగా ఉన్న మనిషి ప్రేమ స్పందనల రహితుడుగా జీవిస్తున్నాడు. శిలను ఉలితో చెక్కి శిల్పాన్ని చేయవచ్చుకాని మనసుకు పదునైన ఎన్ని బోధలు చేసినా మనిషి ప్రేమమూర్తి కాలేకపోతున్నాడు.

అసలు ప్రేమ ఎలా చూపాలో తెలియనంత ఆయోమయంలో ఉంటున్నాడు మనిషి! ఒకసారి మీ బాల్యం గుర్తుచేసుకోండి. తల్లి, తండ్రి ఇచ్చిన తొలిప్రేమ ముద్దులు, అరచేతులు పరచి అడుగులు వేయించిన ఆ ఆత్మీయతలు ఎన్నెన్నో. వాటిఇ మరచి నిర్లక్ష్యంగా కాలావాహినిలూ జారవిడుచు కొంటున్నారు. ఆ జ్ఞాపకాలు కోహినూరు వజ్రంకంటే ఎంతో విలువైనవి. ఇప్పుడు అది మన వద్దలేవు. ఉంటే ఇన్ని వృద్ధాశ్రమాలు తలుపులు తెరచుకోవు.

మనం మన పిల్లలకిస్తున్న ప్రేమలో ఎన్నో స్వార్థాలు దాగిఉంటున్నాయి. వాళ్ళు గొప్ప చదువులు చదవాలి. గొప్ప వాళ్ళు కావాలి. సమాజంలో పేరు సంపాదించాలి. వంశగౌరవం ఇనుమడింపజేయాలి. ఇలా ఆలోచిస్తూ డబ్బులు ఖర్చు పెడుతున్నాం. మనం అనుకున్నవన్నీ వాళ్ళు సాధించాక మనమే మానసికంగా వాళ్ళకు మైళ్ళ దూరంలో ఉండాల్సివస్తుంది. కొందరికి వృద్ధాశ్రమాలే శరణ్యమౌతున్నాయి. దీనికి కారణం ఎవరికి వారు ప్రేమకు ఎలాంటి ప్రాధాన్యమూ ఇవ్వలేకపోవడమే.

భగవంతుడు ప్రేమతోనే సృష్టిచేసాడు. ప్రకృతి ప్రేమతోనే జీవుల్ని రక్షిస్తోంది. మనిషి ప్రేమను కోరుకొన్నాడే తప్ప ఇవ్వాలి అని అనుకోవడంలేదు. అందుకే ఇంత అశాంతి. అపనమ్మకం, అతి స్వార్థం. వీటన్నిటికీ ఏకైక పరిష్కారం నిస్వార్థ ప్రేమే. ఆకారణంగా ఎవరినీ ద్వేషించకపోవడం ప్రేమ రాహిత్యానికి ప్రాణ రాహిత్యానికి పెద్ద తేడా లేదు.

"మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను. నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను" (యోహాను 13:3)

ఆదిలో దేవాది దేవుడు మోషేకు 10 ఆజ్ఞలు దయచేసాడు. యూదులు వాటినే అనుసరించేవారు. అయితే యేసుప్రభువు శరీరధారిగా ఈలోకమునకు పది ఆజ్ఞలను రెండు ఆజ్ఞలుగా కుదించారు.

"నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయముతో ప్రేమింపవలెను - రెండవది నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను" (మత్తయి 22:37-39)

నీ పొరుగు వారిని ప్రేమించాలి అనగా ఇబ్బందులలోనున్న వారిని కష్టాలలోనున్నవారిని ఆదరించాలి. వారికి సాధ్యమైనంతవరకూ చేయూతనివ్వాలి. యేసుక్రీస్తు ప్రభువు ఈ లోకములోనున్నప్పుడు అనేకులకు ప్రేమ చూపాడేకాని ఎవ్వరినీ ద్వేషించలేదు. సహోదరుని ద్వేషించువాడు చీకటిలో ఉన్నవాడని బైబిల్ సెలవిస్తుంది. నిజమైన భక్తికి కూడ అర్థం అదే (యాకోబు 1:27) కనుక అటువంటి దేవుని ప్రేమతో ప్రతి నూతన సంవ్సరమును ప్రారంభించాలి. దేవుడు మిమ్ములను, మీ కుటుంబాలను దీవించునుగాక!

**లోకాన ఉన్నత చదువులు చదివినా.. బైబిలు చదివి గ్రహింపకపోవుటవల్లే మోసగాళ్లైన బోధకుల మాయలకు, టక్కు టమార విద్యలకు లోనై తమకున్న వాటిని పోగొట్టుకొంటున్న వైనం బాధాకరం! తమ కష్టార్జితం మోసగాళ్లైన బోధకులకు ఆస్తులుగా మారిపోతున్నా గ్రహింపకుండుట ఆశ్చర్యకరమైన సంగతి! ఏమంటారు? - బ్రదర్ వైకెయార్.**

# యేసయ్య స్వస్థత ఆశీర్వాద పండుగలు



బిషప్ యెహోషువా కు సన్మానం





**తూ.గో.జిల్లా, రౌతుల పూడి :** బిషప్ ఎం. యెహోషువా (జాషువా) ముఖ్య ప్రసంగీకులుగా రౌతులపూడి (తూ.గో.జిల్లా) లో సువార్త సభలు జరిగాయి. వీరు హైద్రాబాద్ కేంద్రంగా సేవ జరిగిస్తుంటారన్నది పాఠకులకు తెలిసిందే. స్థానిక, పరిసర ప్రాంత పాస్టర్లు, విశ్వాసులు వందలాదిగా తరలివచ్చి సభల్లో పాల్గొన్నారు.



**శాక్రిఫైజ్ చేసిన తరాలనుంచి శాక్రిఫైజ్ అంటే ఏంటో తెలియని, ఆస్తులను కూర్చుకుంటూ అనుభవించే తరాలు వస్తున్నాయి.**

**పి.సుందర్ సింగ్,** అడ్వకేట్
భీమిలి, విశాఖ.

***మనిషికి లేనిది :***

**హృదయపూర్వకంగా క్షమించమని అడగడం!**

-భాస్కర రాజు, విశాఖపట్నం.



# కుమారి అలేఖ్య కు దీవెనలు!



చిన్నారావు గారి మనుమరాలు కుమారి అలేఖ్య ను దీవిస్తున్న 'క్రైస్తవనాడు' పేపర్ ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు సతీమణి మరియు 'రాజ్ ఎన్ రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్' ఛైర్ పర్సన్ శ్రీమతి మంగమ్మ తో బ్రదర్ ధనరాజు జయకుమారి దంపతులు ( ఎడిటర్ చిన్న కుమారుడు, కోడలు).

**ఆరిలోవ, విశాఖపట్నం:** 'క్రైస్తవనాడు' ప్రధాన కార్యాలయ మున్న ఆరిలోవ ప్రాంతం నెహ్రూ నగర్‌లో నివసిస్తున్న పెద్దలు చిన్నారావు గారు ఎడిటర్ కుటుం బానికి పరిచయస్తులు. వారి మనుమరాలు కుమారి అలేఖ్య రజస్వల అయిన సందర్భాన ఆహ్వానం అందుకున్న ఎడిటర్ కుటుంబం కార్యక్రమంలో పాల్గొ న్నారు. పాపకు దీవెనలు అందిం చారు. వారిచ్చిన ఆతిధ్యాన్ని స్వీక రించారు. అలేఖ్య ఉజ్వల భవిష్యత్తు కొరకు ప్రార్థించాలని ఎడిటర్ ఈ సందర్భానా పాఠ కులను కోరుతున్నారు.

# బౌన్సర్ల (బాడీగార్డుల) మధ్య బోధకులు!

**తదితర విషయాలపై సంచలనాత్మక వివరణలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో.**

**సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది బైబిల్లో పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?**





## పరిశుద్ధాత్మ అంటే పావురమా?!

**పరిశుద్ధాత్మున్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్ .**

మూఢ బోధలు మానాలి..!

# పరిశుద్ధ స్థలం.. ప్రవేశార్హత?!



**- బిషప్ ఎం.ఎ.పాల్**

● చెప్పులు వీడాలి అంటారు!

**- 'చెప్పులు' విడుచుట అవసరమా? లేక 'చెడుతనం' విడుచుట అవసరమా? ఆలోచించాలి!**

● అంగీలు.. అందెన్నో రకాలు. అవి వేసుకునే ప్రవేశించాలా?

**- మనుష్యులు కల్పించిన పద్ధతులు, డ్రెస్‌కోడ్‌లతో పరిశుద్ధ స్థలంలో ప్రవేశించుట వల్ల జరిగేది ఏదీ లేదు. 'మీరు మీ పారంపర్యాచారాము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు (మత్త.15:6)' అవన్నీ అనవసర భ్రమల్లోకి మనల్ని తీసుకెళ్తాయి. దేవుని చూడాలంటే 'హృదయశుద్ధి' ఉండాల్సిందే 'హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు (మత్తయి 5:8)' అని యేసు చెప్పారు. ఇది లేనినాడు మనమేమి చేసినా అవన్నీ వృథాయే.. వేషధారణే కాగలదు.**

### ఇంతకూ పరిశుద్ధ స్థలమేది? ఎక్కడుంటుంది?

దేవుడు పాత నిబంధన కాలంలో రాయించినవెన్నో నూతన నిబంధన కాలంలో ఉన్న మనకు ప్రామాణికం కావన్నది గమనార్హం. నూతన నిబంధన అంతా రక్షణానుభవముగల ప్రతీవ్యక్తి దేవునికి ఆలయమే అని బోధిస్తుంది. ఓ రకంగా అది హెచ్చరిక. అనగా దేవుడు నీలో నాలో నివశిస్తున్నాడు కాబట్టి మనమెలా జీవించాలో ప్రతిక్షణం వాక్యం మనకు గుర్తుచేస్తుంటుంది. అలా ఉండకపోతే దేవునికి నివాసస్థలముగా మన దేహాలు ఉండుట అసాధ్యం. మనం ఏమాత్రం అపవిత్రతకు తావిస్తున్నా దేవునికి దూరంగా జరుగుతున్నామన్నది నిరంతరం గుర్తుంచుకొని జీవించాలి. దేవుని వాక్యాన్ని నింపుకొనుట ద్వారా అతి పరిశుద్ధ స్థలముగా అనగా దేవుని నివాస స్థలముగా మన హృదయాలు రూపాంతరం చెందుతున్నాయి. మనల్ని అలాంటి స్థితికి చేర్చేది కేవలం మన ప్రభువైన యేసుక్రీస్తు కృపే. పరిశుద్ధాత్మునితో అన్యోన్య సహవాసమే.

**'నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి (1పేతురు 1:14)'** అన్న దేవుని మాట ఓ రకంగా హెచ్చరికకూడాను. అది అతి శ్రేష్ఠమైన అనుభవములోనికి మనల్ని నడిపిస్తుంది. ఎందుకంటే **'పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు (హెబ్రీ12:14)'** కాబట్టి. యేసు తన రక్తంద్వారా పరిశుద్ధుల్ని చేసి ఇప్పుడు మనల్ని ఇలా పిలుస్తున్నారు. **'పరలోకసంబంధమైన పిలుపులో పాలుపొందిన పరిశుద్ధ సహోదరులారా (హెబ్రీ3:1)'** అని పిలచి సర్వలోకానికి సువార్త చేసే పనిని మనకు అప్పగించారు. ఆ పిలుపును బట్టియే మనం ముందుగా వాక్యం ద్వారా పరిశుద్ధులము గావించబడుతున్నాము. వాక్యమైన యేసు మనల్ని నిరంతరం నడుపుతూ, సంరక్షిస్తూ, క్షేమాభివృద్ధి కలిగిస్తున్నారన్నది ఎల్లప్పుడు మనము గుర్తుంచుకోవాలి. అందుకై కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూనే ఉండాలి. దేవుడు మనకు కలిగిస్తున్న క్షేమాభివృద్ధిని లోకానికి సాక్ష్యంగా కనబరచాలి. దేవుడు మన నుంచి కోరేది అదే. అలా జీవిస్తున్న వారందరి హృదయాలు దేవుని వాక్యంతో నిండుతూ పరిశుద్ధత నుండి అతి పరిశుద్ధతను సంతరించుకుంటాయి. అట్టి పరిశుద్ధ స్థలాల్లోనే దేవుడు తన నివాసము ఏర్పరచుకొంటారు. అలా ఏర్పరచుకోవాలంటే మన హృదయాలను దేవుని వాక్యంతో నింపుతూ క్షేమాభివృద్ధి నొందాలి.. తద్వారానే మన దేహాలను దేవాలయాలుగా పరిశుద్ధాత్ముడే మలుచుతాడు. అలా జీవించుటే మనకు మేలు కలిగిస్తుంది. అనేకుల్ని దేవుని యొద్దకు నడుపుతుంది. ఆ విధముగా అనేక ఆత్మలను రక్షణలోకి నడిపించే మహద్భాగ్యానికి నోచుకుంటాము. అపుడే మనందరము లోకంలో నడిచే దేవాలయాలుగా భాసిల్లగలం. దేవుడట్టి జీవనాన్ని సంపూర్ణంగా ప్రసాదిస్తూ మనందరికి క్షేమాభివృద్ధి కలిగించుగాక! ఈ దీవెన మనలో నెరవేరాలంటే - ప్రార్థనా జీవితము.. వాక్యధ్యానము.. వాక్యాచరణా జీవితము మనకు నిరంతర సాధనయైయుండాలి.

**పరిశుద్ధ స్థలంలోనికి ప్రవేశించాల్సింది ఆయనా? లేక మనమా? పాత నిబంధనలో యాజకులే వెళ్లేవారు. క్రొత్త నిబంధనలో ఆయనే ప్రవేశిస్తున్నారు.**

**దేవాలయపు తెర చిరుగుట వలన పరిశుద్ధ స్థలంలో ప్రవేశానికి అర్హత మనందరికీ కలిగింది. పరిశుద్ధ స్థల ప్రవేశానికి పాత నిబంధన వారికైతే పరిమితం. అనగా సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే. అదే క్రొత్తనిబంధనలోనున్న మనకైతే అపరిమితం. అనగా ప్రతిక్షణం.**

**మన దేహం దేవుని ఆలయం :** మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి. - 1 కొరింథి. 6:19,20

**'ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము. కాబట్టి మీరికమీదట పరజనులును పరదేశులునై యుండక పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు. (ఎఫెసీ. 2:18,19)'**

**దేవుని ఇంటివారైన మనది ఏ డినామినేషన్? లేక ఏ సంఘమనే కట్టడం? ఆలోచించండి! అది డినామినేషన్‌కో, కులానికో సంబంధించినది కాదు.**

**'క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరుకూడ ఆత్మమూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు. (ఎఫెసీ. 2:20 - 22)'. ఈ వాక్యంలో చెప్పబడినట్లు దేవుని నివాసస్థలంగా మనం కట్టబడుతున్నందుకు దేవునికి స్తుతులు చెల్లిద్దాం.**

**పాత నిబంధనలోని అతి పరిశుద్ధ స్థలంలో ప్రవేశించుటకు దేవుడు నియమించిన వస్త్రధారణ ప్రధాన యాజకునికి మాత్రమే పరిమితమైనది. అదీ సం॥నకు ఒక్కసారి మాత్రమే. పాతనిబంధన వారు యాజకులు మాత్రమే. నూతన నిబంధనలో మనం రాజులైన యాజకసమూహం.**

STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT 'CHRISTAVANAADU' FORTNIGHTLY TELUGU NEWS PAPER

FORM - IV (See Rule 8)

Place of Publication : Visakhapatnam
Periodicity of its Publication : Fortnightly
Printer's Name : Y. Kanaka Raju
Nationality : Indian
Address : 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040,
Publisher's Name : Y. Kanaka Raju
Nationality : Indian
Address : 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040,
Editors' Name : Y. Kanaka Raju
Nationality : Indian
Address : 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040,

I, **Y. Kanaka Raju,** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
( Y.Kanaka Raju )
Signature of the Publisher

Living Word Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota, Chairman, LWT College.

LIVING WORD Theological College
Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

Offers
Bachelor of Theology
2 Years Residential Course

Qualifications
Born Again & Inter Pass

Contact for
Application & Prospectus



# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU IN PURSUING YOUR CALL

Raj 'n' Raj's Charitable Trust

Regd. No. : 297/2016



## రాజ్ 'ఎన్' రాజ్స్

రి.నెం.: 297/2016 **ఛారిటబుల్ ట్రస్ట్**

**మా**కున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్థిల్లుతూనే ఉంది. అలా వర్థిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. **యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..**

**మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే...**

**- బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ,** తెలుగు రాష్ట్రాలు.

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# క్రైస్తవ / బైబిలు వేద విద్యాసంస్థలు – గుర్తింపు ఆవశ్యకత



**Dr. Nireekshana K. Kancharla**
MA., MBA., M.A., M.Div., M.Th., D.Min., (Ph.D. In Phil. AU. AP)
Director : Maranatha Theological Seminary
Hyderabad

దేనికైనా, అనగా ఏ వస్తువుకైనా, ఏ వ్యవస్థకైనా, విద్యకైనా కొన్ని ఆరోగ్య కరమైన ప్రమాణాలు, మెరుగైన నియంత్రణలు ఉండటం ప్రయోజనం. మనకు తోచినట్లు వ్యవస్థను నడిపినా, విద్యాలయాలు నడిపినా, సంఘములు నడిపినా ఆ యా విభాగాలలో పాటించవలసిన నాణ్యత కుంటుపడి నాసిరకపు ధోరణులు / వితండవాదములు ప్రబలి మనిషి అస్థిత్వాన్ని ప్రశ్నిస్తాయి. ఆ పరిస్థితులను ఈ రోజుల్లో దాదాపు అన్నిరంగాలలో మనందరం చూస్తున్నాము.

'విద్య' ప్రజలకు విజ్ఞానాన్ని, సంస్కారాన్ని, బాధ్యతలను తెలియచేసే అద్భుతమైన అతి పురాతన వ్యవస్థ. ప్రపంచ మేధావులనబడిన వారి మేధస్సు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలోనే సానపెట్టబడింది. విద్యనభ్యసించవలసిన పద్ధతులను వారు అనుసరించి ఎన్నో నూతన ఆవిష్కరణలకు కారణమయ్యారు. వాటి ఫలితాల్నే మనము ఈనాడు అనుభవిస్తున్నాము.

అయితే ఈనాడు కొన్ని విద్యాసంస్థలు, విద్యను వ్యాపారంచేసి, విద్యార్థుల జీవితాలలో ఉన్న సృజనను మంటగలిపి కృత్రిమ ఫలితాల ద్వారా లబ్దిపొందుతున్నారు. తద్వారా దేశ ప్రగతి, ఔన్నత్యము కుంటుపడి విలువను కోల్పోతున్నాము. అలాంటి విద్యనభ్యసించిన కొంతమంది, వారి వారి విభాగాలపై పట్టులేకుండా పరిస్థితులను విశ్లేషించే మానసిక స్థాయి, పరిపక్వత లేనందున ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు పలు ఇక్కట్లు పడుతూ నవ్వులపాలౌతున్నారు.

అందులో భాగమన్నట్లుగా బైబిలును బోధించే విద్యాసంస్థలు ఈనాడు ఎక్కడపడితే అక్కడ పుట్టుకొస్తూ, కనీస ప్రమాణాలు పాటించకుండా, మాకు, మా సంస్థకి ఒక బైబిలు స్కూలు ఉండాలన్నట్లుగా వారికి తోచిన పద్ధతిలో నడుపుతున్నారు. వారు కొంతమంది విద్యార్థులను ఆకర్షించి వారికి సరిగా వేద విద్యను నేర్పింపక, వారిలోని తప్పుడు భావాలను సరిచేయలేక, ఏదో ఒక బోధ చేసి సరిపెట్టుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యము పొందిన డిగ్రీల ధృవీకరణ పత్రాలను అందజేస్తున్నారు. తద్వారా విద్యార్థులు విలువైన కాలమును వృధా చేసుకుంటూ, తమకు లేని సామర్థ్యము ఉన్నట్లుగా భ్రమిస్తూ, త్యాగ సహితముగా సేవచేయువారికి ఇబ్బందులు సృష్టిస్తున్నారు. అర్హత లేనివారు డిగ్రీలను పొంది తప్పుడు బోధలు చేస్తూ వ్యవస్థకు తీవ్ర విఘాతం కలిగించడం శోచనీయం. బైబిలు వేద విద్యవిషయమైన నిరక్షరాస్యులు, అక్షరాస్యులమనే భ్రమలో ఉండి లేఖనములను తప్పుగా వ్యాఖ్యానించి ప్రజలను తప్పు దారిలో నడిపిస్తూ ఆధ్యాత్మిక అసాంఘిక శక్తులుగా మారడం ప్రమాదకరం. బైబిలు విద్యాలయాలను ఏర్పాటుచేసుకోవడం తప్పుకాదుగాని వాటిని సక్రమ నియంత్రణలో లేఖన పరిజ్ఞానము కలిగిన అర్హులైన ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నడిపించడం శ్రేయస్కరం. ఏ విధమైన వేదవిద్యను కొంత మంది సేవకులు పొందకపోయినా, దేవునిపై ఆధారపడి, పరిశుద్ధాత్మ ఆలోచనల చొప్పున సేవచేసి, చేస్తున్న యోగ్యులైన దైవసేవకులున్నారు. వారు దేవుడిచ్చిన స్వీయజ్ఞానంతో గొప్ప సేవ చేస్తున్నారు. వారు సేవలోకొచ్చిన రోజుల్లో వేదవిద్యా కేంద్రాలు అందుబాటులో లేనందున లేదా అందు చదివే వెసులుబాటు లేనందున, దేవుడే వారికి ఉపాధ్యాయుడుగా ఉండి, వారిని అద్భుతంగా వాడుకుంటున్నారు. వారిని మినహాయిస్తే చాలామంది ఈనాడు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అవరోధములుగా ఉన్నారు. ప్రజలను ప్రభువు వైపునకు కాకుండా వారి వైపునకు ఆకర్షిస్తున్నారు. ప్రభావ సువార్తను గాక, ప్రలోభ సువార్తను బోధిస్తున్నారు. నాణ్యమైన సువార్తను గాక నాసిరకపు సువార్తను ప్రకటించి ఘనులుగా సమాజంలో చెలామణౌతున్నారు.

పై ఆలోచనలకు తోడు, ఏ ప్రభావమో, ఏమోగాని క్రైస్తవ వేదవిద్య డిగ్రీలను అంగడిలో సరుకులా అమ్మటం, వాటిని కనీస అర్హతలేని వారు కూడా ఎగబడి కొనటం బహువిడ్డూరంగా జరుగుచున్నది. 'క్రైస్తవ డిగ్రీల వ్యాపారం' రోజుకొక పేరుతో క్రైస్తవ వేదవిద్యా సంస్థల పేరిట ఉనికిలోకొచ్చి అసలైన క్రైస్తవ విద్య ప్రమాణస్థాయి ఉసురుతీస్తున్నాయి. ఎంతో విలువైన కాలం, లక్షల సొమ్ములు, సామర్థ్యం వెచ్చించి చదివి డిగ్రీలను పొందినవారికి విలువలేకుండా అడ్డదారిలో అర్హతలేని ఉన్నత డిగ్రీలను తగిలించుకోవడం ఆ డిగ్రీలకే అవమానం. కనీస విద్యార్హత, సరియైన సేవానుభవం లేకపోయినా ప్రపంచంలోని అత్యుత్తమ డిగ్రీలైన అనగా M.A., M.Div., M.Th., D.Min., Ph.D. లను కొన్ని రోజులు, నెలలు వ్యవధిలో బహుకరించటం బహువిడ్డూరం. ఉదాహరణకు 12 సంవత్సరాల ప్రాథమిక విద్యానంతరం B.A. / B.Th. బ్యాచిలర్ డిగ్రీలను 3 సంవత్సరములు చదివిన తరువాత M.A. పూర్తిచేయటానికి 2 సంవత్సరములు, M.Div. పూర్తిచేయటానికి 3 సంవత్సరములు, M.Th. పూర్తిచేయటానికి 2 సంవత్సరములు మరియు డాక్టరేట్ పూర్తిచేయటానికి 4 1/2 సంవత్సరముల నుండి 5 సంవత్సరములు పట్టును మరియు వారు ఆ యా డిగ్రీలను చదువునప్పుడు ఎన్నో పరీక్షలు, పరిశోధనపత్రములు సమర్పించవలసి ఉన్నది. అంతేగాకుండా కోర్సు చివర్లో ఏదేని నిర్దేశిత అంశంపై కొన్ని అరడజన్ల నెలలు పరిశోధన చేసి వందల పేజీల (పేజీలు 300-500) Thesis సమర్పించవలెను. అట్టి వాటితో నిమిత్తము లేకుండా ఆ యా డిగ్రీలను బహుకరించటం, స్వీకరించటం అనైతికం, అక్రమం. తమకు సంబంధించనివి, యోగ్యత లేని వాటిని సొంతం చేసుకోవటం తప్పుగదా! సక్రమంగా, చదివి పొందటం తప్పులేదుకాని డిగ్రీలను కొనటం అమ్మటం నేరం. అయినా అలాంటి అత్యుత్తమ డిగ్రీలను బహుకరించటానికి వారికున్న అర్హతేమిటి? స్వీకరించటానికి వీరికున్న నిబద్ధతేమిటి? ప్రభువును విశ్వసించకముందు అది చేశాను, ఇది చేశాను, దొంగతనం చేశాను, తప్పునొప్పుకున్నాను, దేవుడు క్షమించాడని సాక్ష్యాలు చెప్పేవారు, తమకు అర్హతలేని వాటిని, తమవి కానివాటిని అడ్డదారిలో పొందటం తప్పుకాదా!? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి!? చదువుకోవటం ధర్మం గాని, చదువును కొనటం అధర్మం. అట్టివారు ఆత్మ విమర్శ చేసుకొని, నిజాయితీతో కూడిన సేవలనందించటం హర్షనీయమౌతుంది.

ఇంకొక విషయమేమిటంటే.. గౌరవ డాక్టరేట్లు.. సేవలో అపారమైన అనుభవముగలిగి, అనగా పెద్దల హస్తనిక్షేపము (ORDINATION) పొంది, ప్రభు సేవలోకి వచ్చి 20 లేక 25 సం॥లు సేవానుభవము కలిగి అన్నింటిలో అనగా, వ్యక్తిగత, కుటుంబ, బహిరంగ, ఉపదేశములలో మంచి సాక్ష్యములు పొందిన వారికి అదే స్థాయిలో గుర్తింపు పొందిన వేదవిద్యా సంస్థలు గౌరవ డాక్టరేట్లు (D.D. - DOCTOR OF DIVINITY) ని బహుకరించవచ్చును. అట్టివారిని సత్కరించుకోవటం మనకు గౌరవం. వీటిని మినహాయించి మరే యితర పద్ధతుల ద్వారా ఆర్థిక లబ్దిని ఆశించి, పెద్దపెద్ద డిగ్రీలను గుర్తింపు లేని సంస్థలు అనర్హులకు ప్రకటించడం ఆధ్యాత్మిక ఆరాచకంతో సమానం.

భారత ప్రభుత్వము, క్రైస్తవ వేద విద్యామండలి ప్రతినిధులు సూచించిన వేదవిద్య ప్రమాణస్థాయి, గుర్తింపు ప్రాధాన్యతలను పరిశీలిద్దాం.

క్రైస్తవ వేద విద్యను నేర్చుకోవాలనే వారి సంఖ్య ఈమధ్యకాలంలో ఎక్కువైనందున కొన్ని నామమాత్ర విద్యాసంస్థలు విద్యార్థుల ఆసక్తిని సొమ్ముచేసుకుని, సరియైన ప్రమాణాలు పాటించకుండా తప్పుడు బోధకులను తయారు చేస్తున్నారు. ఇవి ఈనాడు ఎలా ఉన్నాయంటే 'FAST FOOD CENTERS' గా ఉన్నాయి. వేగంగా తయారు చేసే ఆహార పదార్థాలవలె వేగంగా నేర్చుకొనే తర్ఫీదు కేంద్రాలను సృష్టించి, బహు చులకనగా దేవుని సంగతులను బోధిస్తున్నారు. అట్టి కేంద్రాలకు సరియైన గ్రంథాలయాలు, విద్యా ప్రణాళిక, తరగతి గదులు, గుర్తింపుపొందిన వేదవిద్యా సంస్థలలో తర్ఫీదు పొందిన అర్హులైన ఉపాధ్యాయులను నియమించకుండా వారికి తోచినట్లుగా అనర్హుల ఆధ్వర్యంలో నడిపిస్తూ సమర్థులను అసమర్థులుగా చేయటం బహు విచారకరం.

**ACCREDITATION** (గుర్తింపు - ధృవీకరణ) భారతదేశంలో విద్యావిధాన గుర్తింపు కేంద్రంలోని ప్రత్యేక విద్యా నిఘా విభాగానికి చెందినది. దానిని UGC (యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్) మరియు AICTE (ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) ఈ విభాగాలు ప్రధానంగా కొన్ని ప్రమాణాలు ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు విశ్వవిద్యాలయాలలో అమలు జరిగేటట్లు చూస్తారు. వీటితోపాటు NAAC (నేషనల్ ఎసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) కూడా UGC ఆధ్వర్యంలో పనిచేస్తుంది. అదేవిధంగా NBA (నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్) AICTE తో కలిసి సాంకేతిక విద్యాప్రమాణ స్థాయిలను నియంత్రించటం జరుగుతుంది.

ఒకప్పుడు మామూలు పాఠశాలల యాజమాన్యం కేంద్ర విద్యా ప్రమాణాలను పాటించటం తప్పనిసరియైనప్పటికిని యాజమాన్యాలు కొంత అలసత్వం చూపేవారు. కాని, ఇప్పుడు వాటిని తప్పక పాటించాలని చట్టం చేయటంమైనది. అంతేకాకుండా దూరవిద్యకు కూడా UGC వారు ODL (ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్) కు అనుమతినిచ్చారు.

క్రైస్తవ విద్యా సంస్థలను నియంత్రించటం UGC పరిధిలో లేనందున కొంత కష్టంగా మారింది. అయితే క్రైస్తవ వేద విద్యా ప్రమాణాలను కాపాడటంలో ఇండియాలో UGC ప్రమాణాలతో సరిసమానముగా రెండు ప్రధాన సంస్థలుగా గుర్తింపు పొందాయి. అవి 1. ATA (ఏషియా థియోలాజికల్ అసోషియేషన్) మరియు BTESSC (బోర్డ్ ఆఫ్ థియోలాజికల్ ఎడ్యుకేషన్ ఆఫ్ ది సెనేట్ ఆఫ్ సెరంపూర్ కాలేజ్) భారతదేశంలోని ప్రముఖ క్రైస్తవ వేద విద్యాలయాలు ATA మరియు BTESSC నుండి గుర్తింపు పొంది నడుపబడుతున్నాయి. ATA సంస్థ WEA (వరల్డ్ ఇవాంజెలికల్ ఫెలోషిప్) వారితో భాగస్వామిగా ఉండి ప్రపంచవ్యాప్తంగా వేదవిద్యా ప్రమాణస్థాయిని సూచిస్తూ, తరచుగా పర్యవేక్షిస్తూ గుర్తింపునిస్తున్నాయి. మరికొన్ని సంస్థలు కూడా వేద విద్యా ప్రమాణ స్థాయిని సూచిస్తున్నాయి. NATA (నేషనల్ అసోషియేషన్ ఫర్ థియోలాజికల్ అక్రిడిటేషన్), IIM (సెనేట్ ఆఫ్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిస్సియాలజి), PATA (పెంతికోస్తల్ అసోషియేషన్ ఫర్ థియోలాజికల్ అక్రిడిటేషన్), BATA (బాప్టిస్ట్ అసోషియేషన్ ఫర్ థియోలాజికల్ అక్రిడిటేషన్) మరియు IATA (ఇంటర్నేషనల్ అసోషియేషన్ ఫర్ థియోలాజికల్ అక్రిడిటేషన్) ఇలా పై సంస్థల వారు సేవలందిస్తున్నారు. ప్రస్తుతము భారతదేశంలో రెండు క్రైస్తవ విశ్వవిద్యాలయాలు UGC తో గుర్తింపు పొందాయి. MARTIN LUTHER'S CHRISTIAN UNIVERSITY, షిల్లాంగ్ మరియు SAMHIGGIN BOTTOM INSTITUTE OF AGRICULTURE, TECHNOLOGY AND SCIENCE, అలహాబాదు. అదేవిధంగా SAIACS (సౌత్ ఏషియా ఇనిస్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్డ్ క్రిస్టియన్ స్టడీస్) కొన్ని డిగ్రీలను, అనగా M.A IN CHRISTIAN STUDIES & M.Th (M.Phil.) ను మైసూర్ యూనివర్సిటీ గుర్తింపుతో అందిస్తున్నారు. అదేవిధంగా ACTS, బెంగుళూరు విద్యాసంస్థ వారు భారతదేశ ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఒకటైన *'ఆంధ్రా యూనివర్సిటీ' వైజాగ్, ఆంధ్రప్రదేశ్* ద్వారా గుర్తింపు పొంది Ph.D. డిగ్రీని రిలిజియన్ అండ్ ఫిలాసిఫి డిపార్ట్మెంట్ ద్వారా అందిస్తున్నారు.

అంతే కాకుండా [illegible] అక్రిడిటెడ్ డిగ్రీలైన B.Th. (బ్యాచిలర్ ఆఫ్ థియోలజి) మరియు M.Div. (మాస్టర్ ఆఫ్ డివినిటి) లను ప్రముఖ 'మద్రాస్ యూనివర్సిటి' గుర్తించి M.A IN CHRISTIAN STUDIES మరియు M.Phil. IN CHRISTIAN STUDIES కు అవకాశం కల్పించారు. ఈమధ్యే ATA గుర్తింపు MARTIN LUTHERS'S CHRISTIAN UNIVERSITY కి లభించిది.

అయితే అనేక క్రైస్తవ వేద విద్యా సంస్థలు, ఎవరితోనూ నిమిత్తం లేకుండా, ఏ విధమైన గుర్తింపు లేకుండా, యువతీయువకులను ఆకర్షించి, తమ విద్యా సంస్థలలో చేర్చుకొని, తమదగ్గర చదివిన విద్యార్థులు పై చదువులకు వేరే కాలేజీలకు వెళ్ళి ఉన్నత విద్య నభ్యసించడానికి అవకాశం లేని డిగ్రీలను బహుకరించి నడుపుతున్నారు. తద్వారా సరియైన గుర్తింపులేని పాఠశాలల డిగ్రీలు గుర్తింపు పొందిన కాలేజీలలో చెల్లుబాటు కావు. పై చదువులకు వెళ్ళే విద్యార్థులు నష్టపోతున్నారు. మరొక సంగతేమిటంటే ఒకటి, అర డిగ్రీలకు ATA సంస్థ అనుమతి పొంది, ఆ పేరును వాడి, అదే విద్యా సంస్థలో అనుమతి పొందని ATA డిగ్రీలను ప్రకటించి విద్యార్థులను ఆకర్షిస్తున్నారు. కనుక ATA లేదా BTESSC గుర్తింపు పొందిన కాలేజీలలో ఏ యే డిగ్రీలకు అనుమతి వచ్చిందో, అనుమతి పొందిన డిగ్రీల కాలపరిమితిని ATA మరియు BTESSC నుండి అనుమతి లభించిన ధృవీకరణ పత్రములను కూడా పరిశీలించి అడ్మిషన్ పొందటం విద్యార్థుల బాధ్యత. ఆ విషయాన్ని ఆ యా విద్యాసంస్థల వారు వివరంగా అభ్యర్థులకు పై సంగతులను తెలియజేయటం వారి ధర్మం.

ఉదాహరణకు, సరియైన గుర్తింపులేని పెద్దపెద్ద డిగ్రీలనిచ్చే కొన్ని క్రైస్తవ వేదవిద్యా సంస్థలు..

**UNIVERSITY OF JERUSALEM**
- జెరూషలేం యూనివర్సిటీ

**EZRA UNIVERSITY** - ఎజ్రా యూనివర్సిటీ

**FAITH THEOLOGICL SEMINARY**
- ఫెయిత్ థియోలాజికల్ సెమినరీ

పైన ప్రస్తావించినవి మచ్చుకు కొన్ని మాత్రమే. అలాంటివి కోకొల్లలుగా మన దేశంలో ఉన్నాయి, ఇంకా పుడుతూనే ఉన్నాయి. ఇలాంటి ఆధ్యాత్మిక వ్యాపారులవలన సువార్త నాణ్యతను కోల్పోయి కొన్ని తరాలు నష్టపోయే పరిస్థితులు కల్పిస్తున్నారు. కనుక ఆసక్తిగల విద్యార్థులు జాగ్రత్తగా పై విషయాలు అడ్మిషన్ సమయంలో పరిశీలించి, గుర్తింపు పొందిన డిగ్రీలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను, డిగ్రీల ధృవీకరణ సంవత్సరాలను క్షుణ్ణంగా పరిశీలించి మీ విలువైన తర్ఫీదు కాలానికి న్యాయం చేసుకోండి. లేదా అనుభవజ్ఞుల సలహా తీసుకోండి.

దేవుని సేవ చేయటానికి ఇన్ని సంగతులు పరిశీలించటం అవసరమా? అనే ఆలోచన మీలో కొంతమందికి కలగొచ్చు. ఏ శిక్షణ లేకుండా నేను సంఘాలు స్థాపించలేదా? పరిశుద్ధాత్ముడుంటే సరిపోతుంది కదా? ఇవి మంచి ఆలోచనలే కాని, మీ సేవారంభకాలంలో వేదవిద్యా కేంద్రాలు ఎక్కువగా లేనందున, ఉన్నా అవగాహన లేనందున ప్రభువు అట్టివారిని బలంగా వాడుకున్నాడు. ఈ కాలంలో అవకాశమున్నందున పరిశీలించి విద్యనభ్యసించటం ధర్మమని తెలియజేస్తున్నాము. గనుక సహృదయంతో పాఠకులెల్లరు పై సంగతులను పరిశీలించి తగు సవరణలు, నిర్ణయములు చేయవలసినదిగా కోరుచున్నాము.

*గమనిక :* ఒకవేళ ఏదేని క్రైస్తవ సంస్థలవారు వారి పరిధిలో వారి సంస్థ దర్శనమునకు అనుగుణముగా ఒక స్వల్ప నిర్ణీత కాల వ్యవధిలో ఆసక్తిపరులకు ప్రాథమిక బైబిలు తరగతులు నిర్వహించుకోవటం వారి పరిధిలో ఉన్న అంశం. అయితే ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యము పొందిన క్రైస్తవ వేదాంత డిగ్రీలను బహుకరించక వేరొక పేరు / పేర్లతో ధృవీకరణ పత్రములులాంటివి బహుకరించటం సబబుగా ఉంటుంది. అప్పుడు పైన ప్రస్తావించిన ప్రమాణములు పాటించడం, పాటించకపోవడం వారి వ్యక్తిగత అంశం. గనుక ఆ విషయములు పరిశీలించమనవి.

## గ్రంథ పట్టిక (BIBLIOGRAPHY)

Ashoka Chandra, " Towards an Indian Accreditation System" in Quality Assurance in Higher Education, edited by Alma Craft (London: Falmer Press, 1992),96.

Distance Education Bureau, "Homepage," University Grants Commission, accessed January 20, 2016, http://www.ugc.ac.in/deb/index.html.

Peggy Bell Hendrickson, "Bogus Institutions and Accrediting Bodies," Transcript Research, Revised February 2013, accessed http://cdn.shopify.com/s/files/1/0910/3412/files/ Bogus.pdf on 20 January 2016.

Gnanaraj, "Current Trends in Evangelical Theological Education in India," Journal of NATA 2/1 (May 2012): 51.

N.Jayaram, "Higher Education in India: Massification and Change," in Asian Universities: Historical Perspectives and Contemporary Challenges, edited by Philip G.Altbach & Toru Umakoshi (Baltimore: Johns Hopkins University Press, 2004), 98.

Pratibha Khanna, "Transnational Education: Issues and Implications," in Education in India, edited by Shubha Tiwari (New Delhi: Atlantic, 2007), 82.

Siga Arles, "Theological Education in India," Siga Arles and Gnanaraj D eds., Towards Indigenous Missions and Theological Education, (Bangalore: CFCC,2012), 186.

– శుభమ్
(Advt.)

8

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

1-15 మార్చి 2017

# స్త్రీల రిట్రీట్


శ్రీమతి రెవ.ఎల్.సైలో


శ్రీమతి ఆశాజాన్


శ్రీమతి రెవ.ప్రిస్కిల్లా జోసఫ్


శ్రీమతి రెవ.వివేకా బ్లెస్సింగ్‌టన్

**విజయనగరం :** స్థానిక సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్‌నందు 'ఉమెన్స్ డే' నాడు ఏర్పాటు చేయబడిన 'స్త్రీల రిట్రీట్'లో ఉత్తరాంధ్ర మరియు ఇతర జిల్లాల నుంచి బాప్టిస్ట్ సంఘాల స్త్రీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ శ్రీమతి ఆశాజాన్. సిమ్స్ స్త్రీల సమాజం అధ్యక్షురాలు శ్రీమతి రెవ.మేరీ నాయుడు ఆహ్వానం పలికారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన రిట్రీట్‌కు సిమ్స్ సంఘ సెక్రటరీ 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ మరియు సంఘపెద్దలు, నాయకులు సహాయసహకారాలు అందించారు.

ఆసియా బాప్టిస్ట్ ఉమెన్స్ యూనియన్ సెక్రటరీ శ్రీమతి రెవ.ఎల్.సైలో ముఖ్య అతిథిగా విచ్చేయడమేగాక దేవ సందేశాన్నీ అందించారు. సిమ్స్ సంఘకాపరి రె.జోసఫ్ ప్రకాశ్ శుభాకాంక్షలందించుటకు వచ్చి కొంత వాక్యాన్ని చెప్పారు. గౌరవ అతిథిగా శ్రీమతి రెవ.వివేకా బ్లెస్సింగ్‌టన్ (ప్రెసిడెంట్ : సౌత్ ఇండియా బాప్టిస్ట్ ఉమెన్స్ యూనియన్), విశిష్ఠ అతిథిగా శ్రీమతి రెవ.ప్రిస్కిల్లా జోసఫ్ (ప్రెసిడెంట్ : ఎ.పి.బాప్టిస్ట్ ఉమెన్స్ యూనియన్) పాల్గొన్న ఈ కార్యక్రమం ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగింది. అన్ని జిల్లాల బాప్టిస్ట్ సంఘాలనుంచి వచ్చి స్త్రీలు మొదట్నుంచి ముగింపు వరకూ కార్యక్రమంలో కనిపించుట ఓ ప్రత్యేకత. సదస్సులు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగితే రెండో సెసన్స్‌లో జనం పలచగానే కనబడుట పరిపాటి. అందుకు భిన్నంగా బాప్టిస్ట్ సంఘాల స్త్రీలు ఉదయం, మధ్యాహ్నం సెసన్స్‌లో కూడా పాల్గొన్నారు.. ప్రత్యేకతను చాటారు.

కార్యక్రమ చివర్లో పాల్గొన్న సంఘాల వారికి మెమెంటోలు ముఖ్య అతిథి చేతులమీదుగా ప్రధానం చేయబడ్డాయి. సంఘాలను పురిగొల్పే ఏ కార్యక్రమాన్నైనా చేయాలంటే విజయనగరం సిమ్స్ సంఘంవల్లే అవుతుందన్న సాక్ష్యాన్ని పాల్గొన్న పరిసర ప్రాంత సేవకులిచ్చారు. ఇలాంటి కార్యక్రమం ఇంత ఘనంగా చేయడానికి సిమ్స్ సంఘ సెక్రటరీ 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్, ట్రెజరర్ రెవ.ఎం.ఎ.నాయుడు తదితర సంఘపెద్దల ప్రోత్సాహం తోడగుట వారి ఐక్యతకు చిహ్నం పడుతుందంటారు వారి సేవలను ఎరిగినవారు. ఈ కార్యక్రమంతో



తమ సంఘ స్త్రీలతోబాటు పాల్గొన్న బాప్టిస్ట్ నాయకుల్లో యలమంచిలి సంఘపెద్ద మరియు బాప్టిస్ట్ ఆస్తులకోసం చట్టప్రకారం నిరంతరం పోరాడుతున్న టిడిఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# CBCNC గెట్ టు గెదర్


మాట్లాడుతున్న బాప్టిస్ట్ సంఘ నాయకులు టిడిఎస్ కుమార్

**యలమంచిలి, విశాఖజిల్లా :** స్థానిక ఆంధ్రసెంటినరీ బాప్టిస్ట్ ఆలయమందు తేదీ ఫిబ్రవరి 28న సిబిసియన్‌సి నాయకులు కూడుకున్నారు. గతంలో తాము తీర్మాణించుకున్న అంశాలపై మరింత లోతుగా చర్చలు జరిపారు. సిబిసియన్‌సిలో అనేక గ్రూపుల నాయకులందర్నీ ఒక్కతాటిపై తెచ్చేందుకు శాయశక్తులా ప్రయత్నించాల్సిందేనన్న ఆశాభావాన్ని వారు వ్యక్తపరచారు. గతంలో అనుకున్న విధంగానే యలమంచిలికి చెందిన టిడియస్ కుమార్ ఆధ్వర్యంలోనే కార్యక్రమాల్ని ముందుకు తీసుకువెళ్లాలని భావించారు. ఈ విషయంలో విజయనగరానికి చెందిన ప్రముఖ బాప్టిస్ట్ నాయకులు 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ అన్ని విధాలా ముందుండడం తమకెంతో బలాన్నిచ్చిందని వారన్నారు. ఐక్యతా విషయంలో తానెంతవరకైనా వెళ్లేందుకు సిద్ధమని డా.ఆర్.ఎస్.జాన్ భరోసానిచ్చారు. చివరగా బాప్టిస్టు ఆస్తులకై నిరంతరం చట్టపరంగా పోరాడుతున్న టిడియస్ కుమార్ మాట్లాడారు. మనందరం ఏ విధంగా ముందుకు సాగాలోనన్న దానిపై వారికి మరింత క్లారిటీ ఇచ్చారు. నాయకులవాలంటే వెనుక సంఘాలు ఉండాలన్నారు. ఏ సంఘము లేకుండా తానో నాయకున్ని అని చెప్పుకునే వారెవరూ ఎన్నాళ్లో తమ పబ్బంగడుపుకోలేరని టిడియస్ కుమార్ అన్నారు. కాబట్టి తరువాత సమావేశమయ్యే గోదావరి జిల్లాలో పాల్గొనే నాయకులు తమ వెంట ఉన్న సంఘాలు.. వాటి వివరాలు చెప్పేట్లుండాలన్నారు. సంఘ సపోర్ట్ లేకుండా ఎవరూ నాయకులు కాలేరని మరోసారి చెబుతూ ఆయన తన మాటల్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో.. బాప్టిస్ట్ సంఘ నాయకులు టిడియస్ కుమార్, 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ లతోబాటు కృష్ణా జిల్లా, గోదావరి జిల్లా నాయకులు, ఉత్తరాంధ్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు. విజయనగరం సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ (ఎస్ఎంబి) చర్చ్ సంఘ కోశాధికారి డా.ఎం.ఎ.నాయుడు పాల్గొన్నారు.. ప్రార్థనా సహకారాలందించారు.

హైద్రాబాద్

# పూర్వ విద్యార్థుల కలయిక!




**కూకట్‌పల్లి :** మరనాత థియోలాజికల్ సెమినరీ పూర్వవిద్యార్థులు ప్రతియేటా కూడుకొనేట్లే ఈయేటా కూడుకున్నారు. సేవలో వారి వారి అనుభవాలు తదనంతరం జరిగే పరిణామాలను ఒకరితో ఒకరు పంచుకొనే భాగ్యాన్ని తమకు ప్రతీయేడూ ఇలా కలిగిస్తున్న మరనాత థియోలాజికల్ సెమినరీ వ్యవస్థాపకులను బట్టి వారు దేవుని స్తుతించారు. సాయంత్రం వేళ జరిగిన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రెవ.డా.నిరీక్షణ కంచర్ల వాక్యమందించారు.. పాల్గొన్న సేవకులకు సేవలోగల సాధకబాధలను గురించి వివరించే 'ఎలీయా – ఎలీషా'ల గురిశిష్య సంబంధంలోగల ఆధ్యాత్మిక లోతులను గురించి మనసును హత్తుకునేలా చెప్పారు. ఆ సమయానికి అక్కడికి అనుకోనిరీతిన వెళ్లారు మన 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వైకెయార్ దంపతులు. సేవకులకు గ్రీటింగ్స్ అందించారు బ్రదర్ వైకెయార్. కార్యక్రమానంతరం అందరికీ విందు ఏర్పాటుచేసారు రెవ.డా.నిరీక్షణ కంచర్ల.

**రెవ.డా. నిరీక్షణ కంచర్ల నాడు బోధించిన 'ఏలియా - ఎలీషా'ల సంబంధంలోగల ఆధ్యాత్మిక లోతులను 'క్రైస్తవనాడు' పాఠకులకు మే నెల 'క్రైస్తవనాడు'లో అందిస్తాం. సేవలో శిష్యులెలా రాణించగలరో తెల్సుకునేందుకు అదో పాఠంగా అందరికీ ఉపయోగపడక తప్పదని చదివిన తర్వాత మీకనిపించకమానదు - ఎడిటర్.**

తెలంగాణ

# సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో.. బ్రదర్ వైకెయార్


వధూవరులు సాయి, కీర్తన


బ్రదర్ వైకెయార్


పాస్టర్ ఎ.ప్రేమ్ కుమార్

**సదాశివపేట :** స్థానిక జెసిబిఎస్‌యం వ్యవస్థాపకులు మరియు జీసస్ క్రైస్ట్ చర్చ్ కాపరి బ్రదర్ ప్రేమ్‌కుమార్ తదితర సేవకుల పర్యవేక్షణలో బ్రదర్ సాయి, కీర్తనల వివాహం జరిగింది. స్థానిక పెద్దలు, విశ్వాసులు పాల్గొని వధూవరులను దీవెనలందించారు. పాస్టర్ జయపాల్, పాస్టర్ ఆశారాజ్, పాస్టర్ సూర్యప్రకాశ్, బ్రదర్ సామ్యేల్, పాస్టర్ యోహాను తదితర సేవకులు వేదికనలంకరించగా 'క్రైస్తవనాడు' పేపరు ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు వాక్యమందించారు. దేవుడు ఏర్పాటు చేసిన వివాహవ్యవస్థ ఔన్నత్యాన్ని గురించి తెలిపారు. కుటుంబాల్లో ఐక్యత ఎలా వర్ధిల్లుతుందో.. స్నేహితులెలా ఆలోచించాలో తదితర విషయాలను టూకీగా అందరికీ సుళువుగా అర్థమయ్యేరీతిన బోధించారు బ్రదర్ వైకెయార్. వధూవరులైన సాయి, కీర్తనల వివాహబంధంతో ఏకమైన కుటుంబాలు రానున్న రోజుల్లో దేవునిలో మరింత బలపడేట్లు అనేకులకు మాదిరిగా ఉండేట్లు జీవించాలని నాడక్కడ కూడిన సేవకులు దీవిస్తూ ఇరుకుటుంబాలను గురించి మరి ముఖ్యంగా నూతన వధూవరుల గురించి ప్రార్థించారు.







Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040,
Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.